# తప్పెవరిది?

-పెబ్బిలి హైమావతి

"అమ్మాయే సన్నగా అరనవ్వే నవ్వగా..." పెద్ద సౌండ్‌తో పాట వింటూ దానికనుగుణంగా కాలితో తాళం వేస్తూ సోఫాలో పడుకుంది మాధురి. వంటింట్లో పనితో సతమతమవుతున్న నిర్మలకు ఆ పాటల హోరు మరింత చికాకు కలిగించింది. గబగబా వచ్చి మ్యూజిక్ సిస్టమ్ ఆఫ్ చేసింది.

పాట ఆగిపోవడంతో...వెంటనే కళ్లు తెరిచిన మాధురి "ఎందుకమ్మా ఆఫ్ చేశావు?" అంది తల్లి వంక కోపంగా చూస్తూ.

"ఎప్పుడూ ఈ వెధవ పాటలేనా? మగరాయుడిలా అలా పడుకొని ఉండకపోతే కాస్త సాయం చేయవచ్చుగా!" అంది నిర్మల కోపంగా.

"వారానికి ఒక్కరోజు సెలవు, ఆ ఒక్కరోజూ పనీ పనీ అని నా ప్రాణం తీయడం తప్ప నీకు వేరే పనేం లేదా?" అంది మాధురి స్వరం పెంచి.

"అవును. ఏం పనుంది నాకు? ముప్పొద్దులా మీ అందరికీ చేసిపెట్టడం తప్ప! నాకు తెలియక అడుగుతాను... నువ్వసలు ఆడపిల్లవేనా? ఓ పని చేతకాదు, మాట పొందిక లేదు. రేప్పొద్దున అత్తవారింటికి వెళ్లాక కూడా ఇలాగే ఉంటానంటే అవుతుందా?" అంది నిర్మల.

"అవకపోతే పోనీ. ఎంచక్కా మనిషిని పెట్టి చేయించుకుంటాను" అంది మాధురి తేలిగ్గా.

"ఎంత తేలిగ్గా చెప్పేశావే? మనిషన్నాక అన్ని పనులూ వచ్చి ఉండాలి. ఎప్పుడూ ఇతరుల మీద ఆధారపడకూడదు" అంది నిర్మల.

"అలాగా? అయితే అన్నయ్య కూడా మనిషేగా! అన్నయ్యకు నేర్పు ఆ పనులన్నీ!" అంది మాధురి పెంకిగా.

ఆ మాటలు విన్న వాసు "మధ్యలో నా సంగతెందుకు నీకు?" అంటూ చెల్లెల్ని కొట్టేందుకు లేచాడు.

"అసలు...నిన్ను కాదే అనవలసింది మీ నాన్నను. ప్రతీదానికీ కొమ్ములిచ్చి నిన్నిలా తయారుచేశారు" అంది నిర్మల కోపంగా. అక్కడే ఉండి పేపరు చదువుకుంటూ అంతా వింటున్న వేణుగోపాలరావు భార్య మాటలు విని "బాగుంది. ఉరుము ఉరిమి మంగళం మీద పడ్డట్లు నా మీద దాడి ప్రారంభించావు" అన్నాడు నవ్వుతూ.

"మీకంతా నవ్వులాటగానే ఉంటుంది. మీ అలుసు చూసుకునే అదిలా ఆడుతోంది. రాను రాను భయం భక్తీ లేకుండా పోతోంది నేనంటే!" అంటూ కోపంగా వంటింట్లోకి వెళ్లిపోయింది నిర్మల.

"నిర్మలా! అదింకా చిన్నపిల్ల. దాంతోపాటు ఏమిటలా! నాలుగు రోజులు పోతే అదే నేర్చుకుంటుంది. నీకేం కావాలో చెప్పు నేను సాయం చేస్తాను" అన్నాడు వేణుగోపాలరావు అనునయంగా.

"అంతేగానీ దాన్ని కదలమని చెప్పరన్న మాట!" అంది విసురుగా.

తల్లిదండ్రుల వాదన తన గురించే అయినా ఏమీ పట్టనట్లుగా పాటలు వినడంలో మునిగిపోయింది మాధురి.

ఇంత వాదన జరిగినా కూతురు ఇంకా అక్కడే ఉండిపోవడం బాగా అనిపించలేదు. అయినా గట్టిగా మందలించడానికి మనసొప్పలేదు కూతురు బాధపడుతుందని. అందుకే పేపరు మడిచి వంటింట్లోకెళ్లాడు భార్య కోపాన్ని చల్లార్చేందుకు.

★★★

"అందరూ వారానికో కొత్త డ్రెస్ వేసుకొస్తున్నారు. నేను మాత్రం ఎప్పుడూ వేసుకున్నవే మళ్లీ మళ్లీ వేసుకోవాలి!" అంది మాధురి కోపంగా.

శనివారం కాలేజీకి యూనిఫాం వేసుకు వెళ్లక్కరలేదు. అందుకని ఎవరికి నచ్చిన డ్రెస్... వాళ్లు వేసుకొస్తారు.

"తల్లీ, నీతో నేను వాదించలేనుగానీ ఎప్పుడూ వేసుకున్న డ్రెస్సులే... అని ఏడవకపోతే చక్కగా సంక్రాంతికి కుట్టించిన ఆ కంచి కాటన్ డ్రెస్ వేసుకెళ్లరాదూ?" అంది నిర్మల.

"ఆ డ్రెస్సా? అది వేసుకోనని ఎన్నిసార్లు చెప్పాలి? అ రంగంటే నాకసలు ఇష్టముండదు" అంది మాధురి పెళుసుగా.

"తల్లీ... నిన్నేదో సర్‌ప్రైజ్ చేద్దామని ముచ్చటపడి కొన్నానది! కొన్నందుకు మా బాగా బుద్ధి చెప్పావు. జన్మలో ఇంకెప్పుడూ నాచేత్తో సొంతంగా నీకు డ్రెస్ కొనను" అంటూ విసురుగా వెళ్లిపోయింది నిర్మల.

"ఎందుకమ్మా ప్రతిదానికీ అమ్మతో అలా వాదిస్తావు? ఏదో ఒకటి వేసుకెళ్లరాదా?" అన్నాడు వేణుగోపాలరావు మందలిస్తున్నట్లుగా.

ఎప్పుడూ తన పక్షమే మాట్లాడే తండ్రి కలగజేసుకొని అలా అనడంతో ఇంకేం మాట్లాడలేదు మాధురి. అయిష్టంగానే బీరువాలో నుండి తల్లి కొన్న డ్రెస్ తీసింది.

★★★

"హాయ్ మాధురీ! ఏమిటే ఈవేళ కొత్తగా మెరిసిపోతున్నావు? నీ బర్త్‌డే నా?" అనడిగింది రాధిక.

"ఏం కాదే!" అంది మాధురి.

"ఎంత బావుందే నీ డ్రెస్? నేనీ కలర్ కోసం ఎన్నిరోజుల నుండీ వెతుకుతున్నానో తెలుసా? ఏదైనా నువ్వు లక్కీనే... ఎప్పుడూ మంచి మంచి కలర్సూ, వెరైటీసూ దొరుకుతాయి నీకు" అంది రాధిక అసూయగా.

అంతవరకూ లోలోపలే ఆ డ్రెస్ గురించి తల్లిని తిట్టుకుంటున్న మాధురి, రాధిక ఆ డ్రెస్‌ను మెచ్చుకోవడం చూసి కాస్త శాంతించింది.

ఆ తరువాత అలాంటి కాంప్లిమెంట్లే చాలామంది నుండి రావడంతో అంతవరకూ తల్లినీ, తల్లి అభిరుచులనూ పాత చింతకాయపచ్చడి అని తీసి పారేసే మాధురికి మొదటిసారిగా నిర్మల ఎంపిక మీద ఇష్టం ఏర్పడింది. కాలేజీ అయ్యాక...బస్ కోసం బస్టాపులో నించుంది మాధురి.

"నీకీ డ్రెస్ చాలా బాగుంది. యూ ఆర్ లుకింగ్ లైక్ ఏన్ ఏంజెల్!" అన్న మాటలు వినిపించి పక్కకు తిరిగి చూసింది మాధురి. ఎటో చూస్తున్నట్లుగా చూస్తూ పక్కనే నించున్న రాకేష్ కనిపించాడు.

ఇంతలో బస్సు రావడంతో పరుగున వెళ్లి బస్ ఎక్కేసింది మాధురి. సీటు దొరకడంతో వెళ్లి కూర్చొని కిటికీలో నుండి బయటకు చూసింది. తన

వైపే చూస్తూ నించున్న రాకేష్ కనిపించడంతో చటుక్కున చూపు మరల్చుకుంది. మనసులో ఎంతో థ్రిల్‌గా అనిపించింది. రాకేష్ మాటలు గుర్తుకు రావడంతో పెదవులు చిరునవ్వుతో విచ్చుకున్నాయి. మొదటిసారిగా ఒకబ్బాయి నోటి వెంట తన అందం గుర్చి ప్రశంస వినడంతో మాధురి మనసులో ఇదీ అని తెలియని అలజడి రేగింది.

రాకేష్‌ని చాలాసార్లు బస్టాపులో చూసింది మాధురి. యూనిఫాం బట్టి అతను తమ కాలేజీవాడేనని గుర్తించింది. అంతకు మించి పేరూ...ఇతర వివరాలేమీ తెలియదు మాధురికి. గాలిలో తేలిపోతున్నట్లుగా ఇంటికి వచ్చింది మాధురి. అప్పుడప్పుడే యవ్వన ప్రాంగణంలోకి అడుగిడుతున్న మాధురిలో కొత్తకొత్త ఊహలు చోటుచేసుకోసాగాయి.

ఆ రోజు భోజనాల దగ్గర రోజూ మాదిరి ఏదో పెంకి మాటలు మాట్లాడకుండా సరదాగా నవ్వుతూ కబుర్లు చెప్పింది మాధురి. గ్లాసులూ, ప్లేటులూ సర్దడంలో తల్లికి సాయపడింది. కూతురిలో వచ్చిన ఈ ఆకస్మిక మార్పును చూసి భార్యాభర్తలిద్దరూ కారణమేమిటన్నట్లుగా ఒకరినొకరు కళ్లతోనే ప్రశ్నించుకున్నారు. అవేమీ తెలియని వాసు తన కాలేజీ కబుర్లు చెప్తూ భోజనం చేయసాగాడు.

★★★

మరునాడు సాయంత్రం బస్టాపులో నుంచొని రాకేష్ కోసం చుట్టూ చూసింది మాధురి. దూరంగా బస్టాపు వైపే వస్తూ కనిపించాడు రాకేష్. వెంటనే చూడనట్లుగా మొహం తిప్పేసుకుంది.

రాకేష్ వచ్చి దొంగ చూపులు చూస్తూ మాధురి బస్ ఎక్కి వెళ్లేవరకూ గడిపేశాడు. అతను ఎక్కవలసిన బస్సు వచ్చినా ఎక్కలేదు.

ఇలా కొన్ని రోజులు...

చివరికి ఓ రోజు ధైర్యం చేసి "హాయ్ నా పేరు రాకేష్. నేను సీనియర్ ఇంటర్ చదువుతున్నాను. మేముండేది సీతమ్మధారలో!'' అన్నాడు రాకేష్.

ఏదో రోజు అతను పలకరిస్తాడని ముందే ఊహించిన మాధురి పెద్దగా ఆశ్చర్యపడలేదు.

"నీ పేరు మాధురి అని నువ్వు చెప్పకపోయినా నాకు తెలుసు!'' అన్నాడు కొంటెగా నవ్వుతూ.

"అయితే ఏంటట?'' అంది మాధురి తన సహజసిద్ధమైన పెంకి ధోరణిలో.

మాధురి అలా అనడంతో ఖంగుతిన్నట్లయ్యాడు రాకేష్.

"అదికాదు నీతో మాట్లాడాలని చాలా ఆశ నాకు. కానీ నువ్వసలు నోరే విప్పవు. అందుకే ధైర్యం చేసి నేనే ఇలా...''

"చూడూ నాకిలాంటివన్నీ ఇష్టముండవు. ఇదంతా మా ఇంట్లో తెలిస్తే చంపేస్తారు'' అంది మాధురి బెదిరిస్తున్నట్లుగా.

"ఇంట్లో తెలియకపోతే ఫర్వాలేదా?'' అన్నాడు రాకేష్ తమాషాగా నవ్వుతూ.

"సంతోషించాం తెలివికి. నాతో ఎప్పుడూ మాట్లాడే ప్రయత్నం చేయకు!'' అంది కఠినంగా.

అప్పటికే చుట్టుపక్కల వాళ్లు వీళ్లిద్దరి వైపూ ఆసక్తిగా చూడసాగారు. వాళ్లు ఎంత లోగొంతుతో మాట్లాడినా కొద్ది కొద్దిగా ఈ సంభాషణ వాళ్లూ విన్నారు.



వాళ్లందరి చూపులు భరిస్తూ బస్ కోసం వెయిట్ చేస్తూ ఇంకా అక్కడే నించొని ఉండేందుకు మనస్కరించక చరచరా అడుగులేస్తూ నడవసాగింది ఇంటి

## ప్రైవేట్‌క్లాస్

"ఏమిట్రా రాజా! ఆదివారం కూడా కాలేజీకి వెళ్తున్నావు. ప్రైవేట్ క్లాసులేమైనా వున్నాయా?" అడిగాడు శ్రీధర్.

"నాకు లేవుగానీ. ఉమెన్స్ కాలేజీ వాళ్లకున్నాయి" చెప్తూనే వెళ్లిపోయాడు రాజా.

## మార్కులు

"ఒరే గోపీ! ఈ మార్కులేంటి? వందకు రెండు మార్కులే వచ్చాయేం?" కోపంగా అడిగాడు తండ్రి.

"నేనేం చేయను డాడీ. మా స్కూల్ వాస్తు బాగాలేదు మరి" చెప్పాడు కొడుకు.

-శ్రీనివాస్ వల్లాల (నారాయణఖేడ్)

## స్పీడ్ బ్రేకర్లు

"సార్! ఈ వీధి ఎప్పుడూ రద్దీగా వుంటుంది. స్పీడ్ బ్రేకర్లు వేయిస్తే బావుంటుంది" సలహా ఇచ్చాడు మంత్రిగారికి పిఏ.

"సరే. ఈ వీధిలో వున్నవారికి సబ్సిడీపై యాభై గేదెలు శాంక్షన్ చేసేద్దాం. 'సరేనా" అన్నాడు మంత్రి.

## తెలిసినవారికే

"మీకు తెలియనిదేముంది సార్ అంటూనే చెప్పిందే మళ్లీ మళ్లీ చెబుతావెందుకయ్యా?" అడిగాడు మస్తానయ్య.

"అన్నీ తెలిసిన వారికేకదా సార్ అనుమానాలు ఎక్కువగా వచ్చేది. అందుకని..." నసిగాడు దేవదానం.

-కలవకుంట్ల గురునాథపిళ్లై (మదనపల్లె)

వేపు. వెనుకే రాకేష్ కూడా బయలుదేరాడు.

"మాధురీ...ప్లీజ్ మాధురీ! ఒక్కసారి నా మాట విను!" అంటూ అతనలా ప్రాధేయపడడం ఓ పక్క సంతోషాన్ని కలిగించినా... లోలోపల ఏదో భయం!

"నువ్వంటే నాకు చాలా ఇష్టం! నిన్ను చూడకుండా ఒక్క రోజు కూడా ఉండలేకపోతున్నాను. నిన్ను నేను ప్రేమిస్తున్నాను మాధురీ!" అన్నాడు రాకేష్ ఎంతో ఉద్వేగంగా.

ఆ మాట వినడంతోనే నడుస్తున్నదల్లా టక్కున ఆగిపోయింది. ఒళ్లంతా చెమటతో తడిసి ముద్దయినట్లయింది. జీవితంలో అటువంటి మాట మొదటిసారిగా వినడంతో తెలియని భావోద్వేగంతో కదిలిపోయింది మాధురి మనసు. మాధురి మౌనం మరో అడుగు ముందుకేసేలా చేసింది రాకేష్‌ను.

"ఇలా రోడ్డుమీద కాకుండా రేపు రామక్రిష్ణాబీచ్‌కి వెళదాం వస్తావా?" అనడిగాడు ఆత్రంగా.


"అమ్మో! కాలేజీ ఎగ్గొట్టా? వద్దు, నా కిష్టం లేదు" అంది భయంగా.

మాధురిలో భయం తప్ప అయిష్టం కనబడకపోవడంతో దాన్ని వినియోగించుకొని మరో అస్త్రాన్ని సంధించాడు.

"రేపుగానీ నువ్వు రాకపోతే ఎల్లుండి నా శవం సముద్రం ఒడ్డున తేల్తుంది!" అంటూ వెళ్లిపోయాడు రాకేష్.

ప్రేమా...ఇష్టం... అని సంభాషణ మొదలుపెట్టి చావు అనే బెదిరింపుతో ముగించి మాధురిని అక్కడ ఒంటరిగా వదిలేసి వెళ్లిపోయాడు. రాకేష్ మాటలతో షాకు తిన్నట్లయిన మాధురి... ఏం చేయాలో పాల్పోనట్లుగా నించుండిపోయింది కాసేపు. ఇంటికి వచ్చాక తలనొప్పిగా ఉందంటూ ముసుగుపెట్టి పడుకుంది. తన మనసులో రేగిన అలజడి ఎవరితో చెప్పుకోవాలో అర్థం కాలేదు మాధురికి. ఆ రాత్రంతా రేపు వెళ్లాలా? వద్దా? అని ఆలోచిస్తూ గడిపేసింది.

ఇంట్లో తన సమస్య ఇదని తల్లితోనో, తండ్రితోనో మనసు విప్పి చెప్పి ఉంటే తరువాత తరువాత ఇతరుల ముందు తానూ... తన తల్లిదండ్రులూ తల దించుకునే పరిస్థితి వచ్చేది కాదు మాధురికి.




నిర్మల దృష్టిలో మాధురి ఇంకా చిన్నపిల్లే! ఈ వయసులో ప్రేమా, పెళ్లి లాంటి ఊహలు కూతురి మనసులో చొరబడతాయని కలలో కూడా ఊహించలేదు. ఏదో కాలేజీకి వెళ్తోంది, వస్తుంది అనుకున్నారు కానీ తమ పిల్లల మీద, తమ పెంపకం మీద గల విశ్వాసం వారిని మరోలా ఆలోచించనీయలేదు.

***

పాఠం వినకుండా ఏదో ఆలోచిస్తున్నట్లుగా ఉండిపోయిన మాధురిని మోచేత్తో పొడుస్తూ "ఏమిటే ఆ పరధ్యానం? సార్ ఇటే చూస్తున్నారు" అంది రాధిక గుసగుసగా.

"ఏం లేదు, రాకేష్ అని మన కాలేజీ అబ్బాయే! రోజూ బస్టాప్ దగ్గర కనిపిస్తుంటాడు. ఇవ్వాళ నన్ను బీచ్‌కి రమ్మన్నాడు" అంది మాధురి మెల్లగా.

"వెళ్లయితే" అంది రాధ తేలిగ్గా నవ్వేస్తూ.

"ఊహూ నాకు భయం!" అంది మాధురి.

"అయితే మానెయ్యి! దానికింత ఆలోచనెందుకు?" అంది రాధిక.

"వెళ్లకపోతే చచ్చిపోతానన్నాడు" అంది మాధురి భయంగా చూస్తూ.

"అయితే వెళ్లవే పాపం!" అంది రాధిక.

"అమ్మో!! ఎవరైనా చూస్తే" అంది భయంగా.

"పోనీ నేనూ వినోద్ నీకు తోడుగా రామా?" అంది రాధిక.

"మరి నీకేం భయంగా అనిపించదా?" అంది మాధురి అమాయకంగా చూస్తూ.

"భయమెందుకు? ఏదో కాస్త సరదాగా తిరిగినంత మాత్రాన ఏమయిపోతుంది? అందులో డేషింగ్‌గా, డేరింగ్‌గా టీనేజీ పిల్లలు ప్రేమలో పడటం... పెద్దలను ఎదిరించి సంసారం పెట్టడం ఎంతో గొప్పగా, థ్రిల్లింగ్‌గా అనిపిస్తుంది రాధికకు. తాను కూడా అలా ఉండాలని కలలు కంటుంది. తనకి తోడుగా ఇప్పుడు మాధురి దొరకడం చాలా తృప్తిగా ఉంది. రాధిక ప్రోత్సాహంతో బీచ్‌కు బయలుదేరింది మాధురి. బీచ్‌లో మాధురి కోసం ముందే వచ్చి కూర్చున్న రాకేష్‌కు మాధురి తప్పక వస్తుందనే గట్టి నమ్మకం. దూరం నుండి మాధురితో పాటు వస్తున్న రాధికా, వినోద్‌లను చూసి మొదట మొహం మాడ్చుకున్నా అంతలోనే సర్దుకున్నాడు.

"హాయ్!" అన్నాడు పలకరింపుగా చేయెత్తి.

"రాకేష్, వీళ్లిద్దరూ నా క్లాస్‌మేట్స్ రాధికా, వినోద్. ఇతను రాకేష్!" అంటూ పరిచయాలు ముగించింది మాధురి.

"రావనుకున్నాను. ధైర్యం కోసం వీళ్లిద్దర్నీ తోడు తెచ్చుకున్నావన్నమాట. ఏనీవే వచ్చినందుకు థాంక్స్" అన్నాడు రాకేష్.

"రాకపోదును. చస్తానని బెదిరించావుగా ఆ పాపం నా కెందుకని?" అంది మాధురి.

"ఐతే... నేను చస్తానంటే ఏమైనా చేస్తావన్న మాట" అన్నాడు. రాకేష్ మాధురి వీక్ పాయింట్ కనిపెట్టినవాడిలా.

తామక్కడ ఉంటే మాధురి అలాగే బిగుసుకుపోయినట్లుంటుందని గ్రహించిన రాధిక "మీరు

మాట్లాడుతూండండి... మేం అలా తిరిగి వస్తాం!'' అంటూ వినోద్ చెయ్యి పట్టుకులాగింది. అనుసరించాడు వినోద్.

వాళ్లు వెళ్లాక "చూడు, నీ ఫ్రెండుకున్న చొరవ నీకు లేదు. అంత దూరంగా కూర్చోకపోతే దగ్గరకు జరగొచ్చు కదా!'' అంటూ మాధురి చెయ్యి తన చేతిలోకి తీసుకున్నాడు.

చప్పున చెయ్యి లాగేసుకుంది మాధురి.

దాంతో "ముట్టుకుంటే మైలపడిపోతావా?'' అన్నాడు రాకేష్ చిన్నబుచ్చుకున్నట్లుగా.

"సారీ! నా ఉద్దేశం అది కాదు. నాకెందుకో చాలా భయంగా ఉంది. ఇలా కాలేజీ ఎగ్గొట్టిరావడం...''

"నాకు మాత్రం నీతో ఇలా కూర్చొని మాట్లాడుతుంటే ఎవరెస్టు శిఖరం ఎక్కినంత ఆనందంగా ఉంది'' అన్నాడు కవితాధోరణిలో.

ఎలాగైతేనేం? మెల్లమెల్లగా కబుర్లలో పెట్టి మాధురి భయం పోగొట్టాడు.

***

ఇంచుమించు ప్రతిరోజూ రాకేష్, మాధురీ బస్టాపుల్లో కలిసి మాట్లాడుకుంటూనే ఉన్నారు. ఇది చాలదన్నట్లు ఇళ్లకి ఫోన్‌లు చేసుకోసాగారు. పొరపాటున తల్లిదండ్రులు గానీ... ఇతరులు గానీ ఫోన్ ఎత్తితే ఏం మాట్లాడకుండా ఫోన్ పెట్టేయసాగారు. నిర్మలా, వేణుగోపాలరావులు బ్లాంక్ కాల్స్ వస్తున్నాయని అనుకున్నారేగానీ ఎందుకూ, ఏమిటీ? అని ప్రత్యేక శ్రద్ధ పెట్టలేదు. అప్పుడప్పుడూ సినిమాలకూ, షికార్లకూ కాలేజీ ఎగ్గొట్టి రాకేష్‌తో ధైర్యంగానే వెళ్లగలుగుతోంది మాధురి.

***

"మాధురీ! రేపు మా ఇంటికి తీసుకువెళ్తాను. వస్తావా?'' అనడిగాడు రాకేష్.

"అమ్మో! మీ ఇంటికా?'' అని గుండెలమీద చెయ్యి వేసుకుంది మాధురి భయంగా.

"మా అమ్మగారు నిన్ను చూడాలంటున్నారు'' అన్నాడు రాకేష్.

"నిజంగా. మన సంగతి మీ వాళ్లతో చెప్పేశావా? ఇదని విని మీ అమ్మగారు ఏమీ అనలేదా?'' అంది ఆశ్చర్యపోతూ.

"నేనంటే మా అమ్మానాన్నలకు చాలా ఇష్టం... నామాటెప్పుడూ కాదనరు!'' అన్నాడు మాధురి వంక గర్వంగా చూస్తూ.

నిజానికి రాకేష్ తల్లిదండ్రులకు కూడా ఈ సంగతి తెలియదు. మరునాడు తల్లిదండ్రులు పెళ్లికి వెళ్తున్నారు. ఇంట్లో ఎవరూ ఉండరు కనుక... ఆ టైమ్ సద్వినియోగపర్చుకోవాలని రాకేష్ ఆలోచన. అదేమీ తెలియని మాధురి అమాయకంగా రాకేష్ మాటలు నమ్మి 'వస్తానని' తలూపేసింది.

***

మాధురి ఇంట్లోకి వచ్చిన వెంటనే తలుపులు మూసి గడియ పెట్టేశాడు రాకేష్. ఆ తరువాత సుడిగాలిలావచ్చి మాధురిని చుట్టేసి "ఐ లవ్‌యూ మాధురీ! ఐ వాంట్ యూ!'' అంటూ మాధురిని ముద్దులతో ముంచెత్తాడు.

ఊహించని పరిణామానికి మాధురి నిలువెల్లా వణికిపోతూ "రాకేష్! ఏమిటిది? వొదులు'' అంది కంగారుగా చుట్టూ చూస్తూ.

"భయపడకు, ఇంట్లో ఎవరూ లేరు. అలా అని చెప్తే నువ్వు రావని అబద్ధం ఆడాను'' అంటూ మళ్లీ దగ్గరకు లాక్కోబోయాడు.

"వొదులు, నేను వెళ్తాను... నువ్విలా చేస్తావని ఎప్పుడూ అనుకోలేదు'' అంటూ తలుపు వైపు నడిచింది.

"ప్లీజ్ మాధురీ... ఈ ఒక్కసారికే నా మాట కాదనకు, ఇంకెప్పుడూ అడగను, ప్రామిస్!'' అంటూ మాధురి భుజాల మీద చేతులు వేశాడు రాకేష్.

"వొద్దు, నాకిష్టం లేదు... ఇలా అని ముందే తెలిస్తే రాక పోదును'' అంది ఎర్రగా మారిన కళ్లతో మత్తుగా తన వంకే చూస్తున్న రాకేష్ వంక భయంగా చూస్తూ.

ఎంత ప్రయత్నించినా మాధురి అందుకు ఒప్పుకోకపోవడంతో మరింత పట్టుదల పెరిగింది రాకేష్‌లో. రాకేష్ కళ్లు ఒకలాంటి కసితో మెరిశాయి. వెంటనే మెరుపులా వెళ్లి తండ్రి రేజర్‌సెట్‌లో నుండి బ్లేడు తెచ్చి మణికట్టు మీద గాటు పెట్టుకున్నాడు. రక్తం చివ్వున పైకి పొంగింది. అది చూసిన మాధురి కెవ్వున కేక పెట్టింది.

"రాకేష్!... ఏం చేస్తున్నావు? నీకేమైనా పిచ్చి పట్టిందా?'' అంది భయంతో కళ్లు పెద్దవి చేసి చూస్తూ.

"అవును, పిచ్చి పట్టింది! నీ పిచ్చే పట్టింది. అందుకే చచ్చిపోతాను. నిజంగా నేనంటే నీకిష్టం ఉంటే ఒప్పుకునే దానివి! నీ కిష్టం లేదు... అందుకే... నేను చచ్చిపోతాను'' అన్నాడు రాకేష్ నిర్లక్ష్యంగా చేతివంక చూసుకుంటూ.

"వొద్దు రాకేష్ వొద్దు! నువ్వంటే నమ్మకం లేకా, ఇష్టం లేకా కాదు నేను ఒద్దన్నది... పెళ్లికి ముందు... ఇలా బావుండదు'' అంది.

"అప్పటి దాకా నేను బ్రతికుండాలిగా!'' అన్నాడు రాకేష్ బెదిరిస్తున్నట్లుగా.

"అంత మాటనకు రాకేష్. సరే, నీ ఇష్టం. నా కోసం నీ ప్రాణాలు తీసుకో 'వద్దు. ముందా


## రేడియేషన్ ట్రీట్‌మెంట్


క్యాన్సర్‌తో బాధపడే వారికో శుభవార్త. క్యాన్సర్ కారక క్రిముల్ని నాశనం చేసి త్వరిత ఉపశమనం కల్గించే అత్యాధునిక రేడియేషన్ థెరపీని అభివృద్ధిచేశారు జర్మన్ శాస్త్రవేత్తలు. ల్యూకేమియాతో బాధపడేవారికోసం ఉద్దేశించిన ఈ ట్రీట్‌మెంట్ మరో రెండు మూడేళ్ళలో మార్కెట్లోకి రానుంది. జర్మన్ ఇండస్ట్రియల్ కాంగ్లోమెరలేట్ శాస్త్రవేత్తలు క్యాన్సర్ కారకక్రిముల్ని నాశనం చేసే రేడియేషన్‌ని అభివృద్ధి చేశారు. ట్యూమర్లు, ఇతర క్యాన్సర్ బాధల నుంచి ఈ రేడియేషన్ థెరపీ విముక్తి కల్గిస్తుందని భావిస్తున్నారు. రోగి ఆరోగ్య పరిస్థితి, రోగకారకక్రిముల స్థితిని పరిగణనలోనికి తీసుకుని ఈ చికిత్సని అవలంబిస్తారు. ఎన్ని పరిశోధనలు జరిగినా వాటి ఫలితాలు సామాన్యులకు అందుబాటులోకి వచ్చినప్పుడే వాటికి సార్థకత ఉంటుంది.

## శిశువులకు ఎయిడ్స్ డ్రగ్స్

అప్పుడే పుట్టిన శిశువులకు ఎయిడ్స్ డ్రగ్స్ ఇవ్వడం ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందంటున్నారు డాక్టర్లు. తల్లిద్వారా వచ్చే వివిధ రకాల లైంగికవ్యాధులతో పాటూ ఎయిడ్స్ కారక హెచ్‌ఐవి క్రిముల నుంచి వారికి రక్షణ కల్పించడానికి పుట్టిన వెంటనే ఎయిడ్స్ మందులు ఇవ్వాలని డాక్టర్లు సూచిస్తున్నారు. హెచ్‌ఐవి పాజిటివ్ ఉన్న తల్లులకి పుట్టిన శిశువులకు ఎయిడ్స్ మందులైన ఎజెడ్‌టి, నెవిరాపిన్‌వి ఇవ్వడం వల్ల 36శాతం ప్రమాదం తగ్గిందని వైద్య పరిశోధనలు చెబుతున్నాయి. అలాగే గర్భిణీలైన మామూలు మహిళలు కూడా ఈ మందులు వాడడం సురక్షితం.

-శ్రీనివాస్





## మౌనానికి అర్థమేమిటో?

సినిమా తారలు ఎప్పుడు ఎవ్వరితో స్నేహం చేస్తారో ఎవ్వరికీ తెలియదు. ఈమధ్య రవీనా ప్రవర్తనలో విపరీతమైన మార్పులొచ్చేశాయి. డేర్ అండ్ డేషింగ్ హీరోయిన్ రవీనా జీవితంలో మరో కొత్త వ్యక్తి వచ్చి చేరాడు. సినిమా డిస్ట్రిబ్యూటర్ అనిల్ తడానీతో ఆమె చెట్టాపట్టాలేసుకుని తిరుగుతున్నట్టు వార్తలొస్తున్నాయి. ఈ వార్తలు కూడా పక్కా వాస్తవాలే అని తెలుస్తోంది. త్వరలో దుబాయ్ వెళ్ళబోతున్న రవీనాకి తోడుగా అనిల్ కూడా వెళుతున్నాడట. ఆయన తల్లిదండ్రులకి ఈ విషయం తెలిసినా ఏమీ అనడం లేదట. ఆమె కూడా మౌనంగా ఉంటోంది. ఈ మౌనానికి అర్థం ఏమిటి రవీనా? ఆమెనుంచి ఎలాంటి సమాధానం వస్తుందో చూద్దాం.

చేతికి కట్టుకట్టు!'' అంది మాధురి ఆరాటంగా.

“మరి వద్దన్నావుగా?'' అన్నాడు రాకేష్ అలిగినట్లుగా.

“ఇప్పుడొప్పుకున్నాను కదా, ముందా చేతికి కట్టు కట్టు! నేను... చూడలేక పోతున్నాను'' అంది మాధురి తొందర పెడుతున్నట్లుగా.

అలా ఒప్పుకున్న మాధురిని అవకాశం దొరికినప్పుడల్లా లొంగదీసుకుని తన కోర్కె తీర్చుకోసాగాడు రాకేష్.

★★★

“ఏంటమ్మా... ఆ తిండి? అసలీ మధ్య తిండి సరిగా తినడం లేదు. ఏది చేసినా బాగులేదంటావు!'' అంది నిర్మల నిష్ఠూరంగా.

“ఏమోనమ్మా తినాలనిపించడం లేదు'' అంది మాధురి.

“పోనీ, పెరుగన్నమైనా తిను'' అంటూ పెరుగు గిన్నె దగ్గరగా పెట్టింది.

“అబ్బా, పెరుగా? డోకొస్తుంది, తీసెయ్!'' అంది మాధురి మొహం చిరాగ్గా పెట్టి.

“ఏమిటే... వేవిళ్ల మనిషిలా.. డోకులూ, గీకులూ అంటావ్!'' అంది నిర్మల కూతురి వంక చిత్రంగా చూస్తూ.

తల్లిమాటలు విని గతుక్కుమంది మాధురి. అవును... ఈ నెల ఇంకా మెన్సెస్ అవ్వలేదు. కొంపదీసి.. మాధురి గుండె ఝల్లుమంది. ఇంకేం ఆలోచించలేనట్లుగా చెయ్యి కడుక్కుని లేచిపోయిందక్కడి నుండి. మాధురి వెళ్లిన వంకే అయోమయంగా చూస్తూ ప్లేటు తీసి సింక్‌లో పడేసింది నిర్మల.

★★★

ఆ సాయంత్రం రాకేష్ కోసం బస్టాప్‌లో నించుంది మాధురి. చాలాసేపు వెయిట్ చేశాక వచ్చాడు రాకేష్.

“ఏమిటి? నీ మొహమేంటి అలా ఉంది?'' అన్నాడు రాకేష్ ఆదుర్దాగా.

“రా! అలా వెళ్తూ మాట్లాడుకుందాం'' అంటూ ముందుకు కదలింది మాధురి.

“ఏమిటీ చెప్పు, సస్పెన్స్‌తో చంపక'' అన్నాడు రాకేష్ విసుగ్గా.

“ఏం చెప్పమంటావు రాకేష్! ఇప్పుడు నేను ప్రెగ్నెంటేమోనన్న అనుమానంగా ఉంది'' అంది మాధురి దిగులుగా.

“అదేవిటి? నువ్వు టేబ్లేట్స్ వాడవా?'' అన్నాడు ఆలోచనగా చూస్తూ రాకేష్.

“టేబ్లేట్సా? ఎందుకూ?'' అంది మాధురి అర్థం కానట్లుగా రాకేష్ వంక చూస్తూ.

“గర్భనిరోధానికి... మాలాడి, సహేలీ ఇంకా... ఇలాంటివేవో ఉంటాయి కదా... మా పక్కింటి ఆంటీకి అప్పుడప్పుడూ నేనే తెచ్చి పెడుతూ ఉంటాను. ఆవిడకీ ఇంకా పెళ్లి కాలేదు!'' అన్నాడు. పెళ్లికానివాళ్లంతా తల్లి కాకుండా ఉండేందుకు ఇవన్నీ వాడుతారన్నట్లుగా.

“ఛీ! ఏం మాట్లాడుతున్నావు నువ్వు? నేనలాంటిదాన్నా?'' అంది మాధురి రోషంగా చూస్తూ.

“ఎలాంటి దానివైనా ఇప్పుడు వచ్చిందిగా ముప్పు!'' అన్నాడు రాకేష్.

“ఆ ముప్పు వచ్చింది నీ వల్లనేగా. పరిష్కారం కూడా నువ్వే చెప్పు!'' అంది మాధురి కటువుగా.

“నేనా? నేనేం చెయ్యగలను?'' అన్నాడు రాకేష్ తనకేం బాధ్యత లేదన్నట్లుగా.

“ఏంటీ రాకేష్! అలా మాట్లాడుతావు? నన్ను ప్రేమించానన్నావు... నేను లేకపోతే బ్రతకలేనన్నావు. ఇప్పుడు నా ప్రాణం మీదకి వస్తే ఏం చేయనంటావేం?'' అంది మాధురి బాధా, దుఃఖం కలిసిన గొంతుతో.

“నేను తొందర పడ్డానే అనుకో నీ బుద్ధేమైంది?'' అన్నాడు రాకేష్ తప్పంతా మాధురిదే అయినట్లుగా.

“నా బుద్ధా? నువ్వు చస్తానని బెదిరించడంతో పోయిందది'' అంది మాధురి.

“సరే, ఇప్పుడేం చేద్దాం?'' అన్నాడు రాకేష్.

“ఇంట్లో చెప్పి పెళ్లి చేసుకోవడమే!'' అంది రాకేష్ చెప్పిన... ప్రేమపాఠాలు బాగా ఒంటపట్టించుకున్న మాధురి.

“పెళ్లా? ఒప్పుకోరేమో మా పేరెంట్స్'' అన్నాడు రాకేష్.

“మరెలా? పెద్దవాళ్లు ఒప్పుకున్నా ఒప్పుకోకపోయినా మనం పెళ్లి చేసుకుందాం... అన్నావుగా!'' అంది మాధురి నిలదీస్తున్నట్లుగా.

“మన చదువులయ్యాక...'' రాకేష్ మాట పూర్తి కాకుండానే.


“ఇలా అయ్యాక, దీనికో పరిష్కారం చూడకుండా ఇంకేం చదువు?'' అంది మాధురి.

“పోనీ అబార్షను చేయించుకుంటే?'' అన్నాడు రాకేష్.

“అబార్షనా? ఎవరు చేస్తారు? ఎక్కడ చేయించుకోవాలి?'' అంది మాధురి ఏడ్చేస్తూ.

“ఊరుకో ఏడవకు! రోడ్డుమీదందరూ మనల్నే చూస్తున్నారు'' అన్నాడు రాకేష్ మాధురి భుజాల మీద చేతులు వేసి.

రాకేష్ మాట తీరు చూస్తుంటే మాధురి మనసంతా చేదు తిన్నట్లుగా అయిపోయింది. ఎంతసేపు



చర్చించుకున్నా పరిష్కార మార్గం దొరక్క విసిగి ఇంటికి వచ్చేసింది మాధురి.

***

రాకేష్ ఇంటికి వెళ్లేసరికి తల్లీ తండ్రీ ఏదో దీర్ఘంగా ఆలోచిస్తున్నట్లు కనిపించారు. మాధురితో సరదాగా గడిపినంతకాలం బాగానే ఉంది రాజేష్‌కి. ఇప్పుడు సమస్య వచ్చి పడేసరికి పరిష్కారం తోచడం లేదు. మాధురి గర్భవతి అని తెలియక ముందు ఎంత కలర్‌ఫుల్‌గా కనిపించిందో ప్రేమ అంత గుదిబండలా మారిపోయిందిప్పుడు రాకేష్‌కి.

ఆలోచిస్తూ గదిలోనే ఉండిపోయిన రాకేష్‌కు తండ్రి పిలుపు వినబడడంతో హాల్లోకొచ్చాడు.

"ఎవర్రా ఆ అమ్మాయి?" అనడిగాడు ముకుందరావు. సాయంత్రం కొడుకుతోపాటు ఉన్న మాధురిని చూసిన దగ్గర నుండీ గంగ వెర్రులెత్తిపోతోందతనికి.

"మూతిమీద మీసాలైనా సరిగా మొలవలేదు నీకప్పుడే అమ్మాయిలు కావల్సి వచ్చార్రా?" అంది రుక్మిణమ్మ.

"ఛ, నువ్వాగు, ముందిది చెప్పరా ఎవరా అమ్మాయి?" అన్నాడు ముకుందరావు గర్జిస్తున్నట్లుగా.

"మాధురి అని... మా కాలేజీ అమ్మాయే. జూనియరింటరు చదువుతోంది" అన్నాడు రాకేష్ తల వంచుకొని.

"బాగుంది. తను జూనియరింటరు, నువ్వు సీనియరింటరు. చదువులు చట్టుబండలు చేసి ఇలా ఊరిమీద బలాదూరు తిరుగుతున్నారన్న మాట!" అన్నాడు కోపంగా.

"అది కాదు నాన్నా..."

"ఏదికాదురా... ఆ అమ్మాయిని ప్రేమించాను, పెళ్లిచేసుకుంటాను... అంటావు అంతేగా? వేలెడింత లేవు... నీకప్పుడే ప్రేమలు కావల్సి వచ్చాయా? ఇదేమన్నా సినిమా అనుకున్నావటరా? రోడ్డుమీద అన్నీ వదిలేసి... చెట్టాపట్టాలు వేసుకు తిరగడానికి? సినిమాలో చూపినట్లు... అదే జీవితం కాదురా. నేను రెక్కలు ముక్కలు చేసుకుని కష్టపడేది... మిమ్మల్నో స్థాయికి తేవాలి" ముకుందరావు ఆగ్రహం ఆవేదనగా మారిపోయింది.

"అది కాదు నాన్నా ఆ అమ్మాయి ప్రెగ్నెంటయింది" అన్నాడు రాకేష్ నేలచూపులు చూస్తూ.

నదురూ బెదురూ లేకుండా ఆ మాటలు చెప్తున్న కొడుకు వైపు... పిచ్చివాడిలా చూశాడు ముకుందరావు.

"ఒరి అప్రాచ్యుడా! ఎంతకు తెగించావురా?" అంది రుక్మిణమ్మ కోపంగా.

"నిజమేనట్రా... మరీ సంగతి ఆ పిల్ల తల్లిదండ్రులకు తెలుసా?" అనడిగాడు ముకుందరావు.

"ఇంకా తెలియదు. ఇవ్వాళో రేపో తెలుస్తుంది" అన్నాడు.

కొడుకు చెప్పింది విన్నాక ఏం చేయాలో పాలుపోనట్లుగా ...ఒకరి ముఖాలొకరు చూసుకున్నారు.

చాలాసేపు ఆలోచించిన మీదట "జరిగింది చాలుగానీ... నువ్వూ...మీ అమ్మా... మీ బాబాయిగారింటికి వెళ్లి ఉండండి. నాలుగు రోజులు పోయాక... నేను కబురు పెడతాను... అప్పుడు వద్దురుగానీ... ఈలోగా నేను వేరే ఇల్లు అద్దెకు చూస్తాను" అన్నాడు ముకుందరావు.

"మరి వాడి... చదువు మాటేమిటండీ? ఇంకా పరీక్షలు పట్టుమని నెలరోజులు కూడా లేవు!" అంది రుక్మిణమ్మ ఆందోళనగా.

"అంత ఆలోచనే వీడికుంటే... ఇంత అనర్థం కొనితెచ్చుకునేవాడా? రేపు ఆ అమ్మాయి తాలూకు వాళ్లు వచ్చి వీడి కాలో చెయ్యో తీసేస్తే.. మన గతేం కాను?" అన్నాడు ముకుందరావు భయంగా.

ప్రేమ... ప్రేమంటూ సరదాగా తిరిగి... చెప్పిన మాటలూ... చేసిన వాగ్దానాలూ గాలికి వదిలేసి తల్లి వెంట వెళ్లిపోయాడు తన బాబాయిగారింటికి.

***

మాధురి విషయాన్ని చాలా తొందరగానే గ్రహించింది నిర్మల.

"ఏమిటే ఇదంతా? ఏదో చిన్న పిల్లవు అనుకున్నాం ఇన్నాళ్లూ మా కొంప ముంచావు కదే?" అంది ఆవేశంగా.

"అమ్మా!" అంది మాధురి ముఖం చేతుల్లో దాచుకొని ఏడుస్తూ.

"చేసేదంతా చేసేసి ఇప్పుడు ఏడుస్తున్నావా? ఇంతకీ ఎవడే వాడూ?" అంది నిర్మల హుంకరిస్తున్నట్లుగా.

"రాకేష్ అనీ మా కాలేజీలో సీనియరింటరు చదువుతున్నాడు" అంటూ జరిగిందంతా చెప్పింది మాధురి.

అప్పుడే ఆఫీసు నుండి వచ్చిన వేణుగోపాలరావు ఎవరూ చెప్పకుండానే మొత్తం విషయమంతా విన్నాడు. ఒంట్లోని శక్తంతా ఎవరో హరించివేసినట్లుగా హాల్లో, సోఫాలో చతికిలబడిపోయాడు.

"ఎంత పని చేసిందండీ ఇదీ? మన కుటుంబం పరువుప్రతిష్ఠలు గంగపాలు చేసిందండీ" అంది నిర్మల బాధగా.

"వాడిని ఊరికే వదలను వాడంతు చూస్తాను. అభం, శుభం తెలియని పిల్లను మభ్యపెట్టి,


## ఇంప్లాంట్ లెన్స్

దృష్టిదోషాలతో బాధపడుతూ కళ్లజోళ్లు పెట్టుకోవడానికి ఇష్టపడనివారికి ఓ శుభవార్త. ఇలాంటివారికి ఇంప్లాంట్ లెన్స్ ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని డాక్టర్లంటున్నారు. ఈమేరకు అమెరికన్ అడ్వైజరీ కమిటీ ఆమోదముద్ర కూడా వేసింది. 21-45 సంవత్సరాల మధ్య వయసు గలవారికి ఇలాంటి ఇంప్లాంట్ లెన్స్ సౌకర్యవంతంగా ఉంటాయని తేలింది. ఇంప్లాంట్ లెన్స్ అమర్చుకున్న వారిలో 84శాతం మందికి సానుకూల ఫలితాలు వచ్చాయని పరిశోధకులు చెబుతున్నారు. ఈ పరిశోధనలు మరింత ఎక్కువగా కొనసాగితే కళ్లజోళ్ళ అవసరం తగ్గిపోయే అవకాశం ఉంది.

## ఫ్లూ వ్యాక్సిన్‌తో ఆస్తమా దూరం

ఆస్తమాతో బాధపడేవారు ఫ్లూ వ్యాక్సిన్ తీసుకుంటే తగిన ఉపశమనం లభిస్తుందని ఇంగ్లాండ్‌కి చెందిన పరిశోధకుల బృందం తెలిపింది. ఫ్లూ వ్యాక్సిన్‌లో ఉండే రసాయనాల ప్రభావం ఆస్తమా, క్రానిక్ అబ్‌స్ట్రక్టివ్ పల్మనరీ డిసీజ్ (సిఒపిడి) లంగ్ క్యాన్సర్‌తో బాధపడేవారికి కూడా ప్రయోజనం కలుగజేస్తుందంటున్నారు. ఈమేరకు యుకెకి చెందిన పరిశోధకుల బృందం 12వేలమందిపై జరిపిన పరిశోధనల అనంతరం ఈ వివరాల్ని వెల్లడిచేసింది. 1991 నుంచి 1994 వరకూ ఫ్లూ వ్యాక్సిన్ తీసుకున్న వీరిలో ఎక్కువశాతం మందికి ఆస్తమా సంబంధిత ఇబ్బందులు తగ్గాయని తేలింది. అలాగే ఊపిరితిత్తుల క్యాన్సర్‌తో బాధపడేవారు కూడా ఈ వ్యాక్సిన్ వల్ల ఉపశమనం పొందారు.

-శ్రీనివాస్



## వజ్రాలు

''ఏమిరా! నీ గది నిండా బొగ్గుల కుప్పలు'' కొడుకుని ఆశ్చర్యంగా అడిగింది ఆదిలక్ష్మమ్మ.

''నీకు తెలియదు నువ్వూరుకోమ్మా. బొగ్గులేగా వజ్రాలయ్యేది. అలా మా పాఠంలో వుంది'' చెప్పాడు ఆమె కొడుకు.

**- కలవకుంట్ల గురునాథపిళ్లై**
(మదనపల్లె)

## సీక్రెట్ పాకెట్

''ఎందుకు సార్ సీక్రెట్ పాకెట్ కుట్టమంటున్నారు? ఇంతకుముందు అడిగేవారు కాదు'' అడిగాడు టైలర్.

''ఈమధ్యనే నాకు పెళ్లి అయింది. పై జేబులో పెట్టిన డబ్బులు కనబడడంలేదు. అందుకని'' చెప్పాడు రామారావు.

## ఏం తక్కువ?

''రజనీ! ఏముందని దయాకర్‌ను పెండ్లిచేసుకుంటున్నావు'' అడిగింది ఆమని.

''దయాకర్‌కు బంగ్లాలు, భూములు, ఫ్యాక్టరీలు అన్నీ ఉన్నాయి. ఇంకేం తక్కువ'' చెప్పింది రజనీ.


**-ఎద్దుల శంకరనారాయణ**
(మదనపల్లె)

## దృష్టిదోషం

''ఏమండీ నిర్మాతగారూ! మీరీమధ్య అసభ్యకర సినిమాలు ఎక్కువగా తీస్తున్నారేంటి'' అడిగాడో విలేకరి.

''ఆ! అలాంటిదేమీ లేదు. ఎవరి దృష్టిని బట్టి వాళ్లకి అలా కనిపిస్తాయంతే'' చెప్పాడా నిర్మాత.

**-ఎం. జగదీశ్వర్** (మెదక్ జిల్లా)




మాయమాటలు చెప్పిఇలా నిలువునా ముంచేస్తాడా? కోర్టుకీడ్చి పుట్టగతులు లేకుండా చేస్తాను'' అన్నాడు ఆవేశంగా.

"కోర్టుకెళితే పోయేది మన పరువే కదండీ అల్లరయ్యేది మనమ్మాయే నాలుగు రోజులుగా ఆ పిల్లాడు దీనికి కనబడనే లేదట! అలాంటి వాడు జీవితాంతం దీన్ని ఏం చూసుకుంటాడు?'' అంది నిర్మల.

"అయితే ఏం చేద్దాం? వాడిని వదిలేద్దామా?'' అన్నాడు కోపంగా భార్య వంక చూస్తూ.

"లేదు, ఒక్కసారి వాళ్లింటికెళ్లి వాళ్ల పెద్దవాళ్లతో మాట్లాడి రండి వాళ్లేమంటారో చూసి తర్వాత ఆలోచిద్దాం!'' అంది నిర్మల.

ఇంతలో కొడుకు వాసు ఇంటికి రావడంతోసంభాషణ ఆపేశారిద్దరూ. అప్పుడు గమనించాడు వాసు తల్లిదండ్రుల ముఖాలు వాడి ఉండడం చెల్లెలెక్కడా కనబడకపోవడమూను. అయినా ఏమిటిలా ఉన్నారని అడగలేకపోయాడు తండ్రి ముఖం గంభీరంగా ఉండటం చూసి.

చెల్లెలి ఏడుపుచూసి కంగారు పడిన వాసు "ఏమైందమ్మా... ఎందుకేడుస్తున్నావు?'' అంటూ చెల్లెలి ప్రక్కన కూర్చున్నాడు.

***

మాధురినడిగి రాకేష్ అడ్రసు తీసుకొని వాసుని వెంట బెట్టుకొని రాకేష్ ఇంటికి వెళ్లాడు వేణుగోపాలరావు. రాకేష్ వాళ్లూ రెండురోజుల క్రితమే ఇల్లు ఖాళీ చేసి వెళ్లిపోయినట్లు తెలిసి హతాశులయ్యారు.

"చూశావా నాన్నా! వాళ్లెలా ముఖం చాటేశారో?'' అన్నాడు వాసు కోపంగా.

"ఇలా జరుగుతుందని ముందే ఊహించాను కానీ ఏదో ఆశ నన్నిలా రప్పించింది.'' అన్నాడు వేణుగోపాలరావు బాధగా.

"మరిప్పుడేం చేద్దాం నాన్నా!'' అన్నాడు వాసు ఆందోళనగా.

ఎదిగీ ఎదగని కొడుకుతో ఇలాంటి విషయాలు మాట్లాడవలసివచ్చినందుకు లోలోపల కుంగిపోతూ ఏం మాట్లాడలేనట్లుగా కొడుకు భుజం తట్టి స్కూటర్ స్టార్ట్ చెయ్యి అన్నట్లు బండి వైపు చూపించాడు.

వాళ్లిద్దరి కోసం ఆత్రంగా గేటు దగ్గరే నించొని ఎదురు చూస్తున్న నిర్మల వాళ్లని చూడడం తోనే "ఏమన్నా రండీ వాళ్లూ?'' అనడిగింది ఆదుర్దాగా.

"వాళ్లు ఇల్లు ఖాళీ చేసి వెళ్లిపోయారమ్మా!'' అన్నాడు వాసు.

"అయ్యో! అనుకున్నదంతా అయింది దాని బతుకు నాశనమైపోయింది'' అంది నిర్మల రుద్ధకంఠంతో.

గేటు వేసి తల్లి చెయ్యి పట్టుకొని లోపలికి నడిపించుకెళ్లాడు వాసు. దిగులు నిండిన కళ్లతో తల్లిదండ్రులవైపూ అన్నవైపూ చూసింది మాధురి.

మతిపోయినట్లుగా కూర్చున్న తండ్రి దగ్గరకు వెళ్లి కూర్చున్నాడు వాసు.

"నాన్నా! నేనొక మాట చెప్తాను, కోపగించుకోకండి. చెల్లాయికి ఎంత తొందరగా వీలయితే అంత తొందరగా అబార్షను చేయించేద్దాం!'' అన్నాడు తండ్రి భుజంమీద చెయ్యి వేసి అనునయంగా చూస్తూ.

కొడుకు మాటలు విని పిచ్చిదానిలా చూసింది నిర్మల.

"అంతేనమ్మా వాడి అడ్రసు పట్టుకోవడం మనకేమంత కష్టం కాదు ఇంత నమ్మించినవాడు పరిస్థితి చేయి దాటాక మొహం చాటేశాడు ఇలాంటి వాడు దీన్ని జీవితాంతం ఏం చూసుకుంటాడమ్మా? ఇంకా జీవితం ముందెంతో ఉంది ఇదో ఏక్సిడెంట్‌గా మరిచిపోదాం మనం! మనమే ఇలా దిగాలు పడి ఉంటే దాని పరిస్థితేంటి?'' అన్నాడు వాసు.

"దాని పరిస్థితికి మనమట్రా బాధ్యులం? చేజేతులా చేసుకుందది!'' అంది నిర్మల ఆవేదనగా.

"ఇకవన్నీ వదిలేయండమ్మా! తప్పు ఆడామగా కలిసి చేసినా ప్రకృతి ఆడదానికి మాత్రమే శిక్ష విధిస్తుందమ్మా. ఈ సమాజమూ ఆడదాన్నే చిన్న చూపు చూస్తుంది. అయితే వాళ్లతోపాటు మనమూ ఏకమై చెల్లాయిని గాలికి వదిలేయలేం కదా! జరిగిందేదో జరిగింది. దాని బ్రతుకు తిరిగి గాడిలో పడేట్లు చేయాలి ముందు'' అన్నాడు వాసు నచ్చజెప్పున్నట్లుగా.

తమ చేతుల్లో తమ కళ్లముందే పెరిగిన కొడుకులో ఇంత ఆలోచన జీవితం పట్ల ఇంత అవగాహన ఉన్నాయా అన్నట్లు ఆశ్చర్యంగా చూశాడు వేణుగోపాలరావు కొడుకువైపు.

***

వేణుగోపాలరావుముందుగా వెళ్లి డాక్టర్‌తో మాట్లాడి డేట్ ఫిక్స్ చేసుకొని వచ్చాడు. నిర్మల మాధురిని తీసుకుని వెళ్లింది. డాక్టర్‌కు అన్నీ తెలిసినా మాధురిని ఆవిడ అడిగే ఒక్కొక్క ప్రశ్నా నిర్మల గుండెల్లో సూదులు గుచ్చినట్లు అయింది. గతంలో ఆ డాక్టరు నిర్మల ఎప్పుడు వెళ్లినా చాలా మర్యాదగా మాట్లాడేది. అలాంటిది మాధురిని ఇలాంటి స్థితిలో ఆవిడ దగ్గరకు తీసుకువెళ్లడంతో ఆవిడ ప్రవర్తనలో మార్పు కొట్టొచ్చినట్లు కనబడింది. గరళంలా ఆ అవమానాన్ని దిగమింగి

మౌనంగా ఉండిపోయింది. ఇది చాలదన్నట్లుగా అక్కడికి నిర్మల ఇంట్లో పనిచేసే పనిమనిషి వచ్చింది.

నిర్మలను చూడడంతోనే "ఏంటమ్మగారూ! ఇక్కడున్నారు?" అనడిగింది.

"ఏం లేదు, పాపకి కడుపునొప్పిగా ఉంటే తీసుకువచ్చాను" అంది నిర్మల తడబడుతూ.

నిర్మల భయపడినట్లుగానే అక్కడి ఆయాగా పనిచేసే దాని అక్క ద్వారా అసలు విషయం తెలుసుకొని గాలికంటే వేగంగా దాన్ని వీధంతా ప్రచారం చేసేసింది. దాంతో ఇంట్లో నలుగురూ వీధిలో తలెత్తుకోలేకుండా అయిపోయింది.

"ఆడపిల్లను కనగానే సరికాదు అదుపాజ్ఞల్లో పెంచకపోతే ఇదుగో ఇలాగే అవుతుంది" అంటూ సూటిపోటి మాటల్తో బాధించడం మనుషులు కనబడితే ముఖాలు తిప్పుకొని నవ్వడం సాగించారు.

రోజురోజుకీ కృంగిపోతున్నట్లున్న మాధురిని చూస్తే మిగతా ముగ్గురి మనసు తరుక్కుపోతోంది. ఏంచేసి మాధురిని మనుషుల్లో పడేయాలా? అని ఆలోచిస్తూండి పోయింది నిర్మల. ఇక్కడ ఉంటే మాధురి ఎప్పటికీ కోలుకోలేదని గ్రహించిన నిర్మల తన తమ్ముడికి పరిస్థితి అంతా వివరిస్తూ ఉత్తరం రాసింది.

విశ్వం!

జీవితంలో ఇలాంటి ఉత్తరం నీకు రాయవలసి వస్తుందని ఎప్పుడూ అనుకోలేదు. ఎన్నో ఆశలతో, ఎంతో అపురూపంగా పెంచుకున్న మాధురి భవిష్యత్తు అగమ్యగోచరంగా మారిపోయిందిరా!

మాధురి జీవితంలో మాధుర్యమంతా నేలపాలయిపోయింది. పదహారేళ్లయినా నిండని మాధురి కాలుజారి గర్భవతయి అబార్షను చేయించుకుంది. మన కుటుంబానికి మాయని మచ్చ తెచ్చింది.

అదింకా చిన్నపిల్లే అనుకున్న నేనూ, మీ బావగారూ ఈ దెబ్బతో కోలుకోలేనట్లయిపోయాం. తప్పు ఎవరిదైనా ఎలా జరిగినా శిక్ష మాత్రం దానికీ దాన్ని కన్నందుకు మాకూ పడింది. కాలేజీకి వెళ్లేంది చదువుకునేందుకా ఇలా ఎఫైర్ల నడిపేందుకా అర్థం కావడం లేదు నాకు. ప్రేమకీ ఆకర్షణకీ తేడా తెలియని ఈ పిల్లలు ఏదో వ్యామోహంలో పడి కొట్టుకుపోతున్నారు. సరదాగా తిరగడమే జీవితమనుకుంటున్నారు కానీ సరదా పేరుతో కాలాన్ని ఎలా వృధా చేసుకుంటున్నారో రేపటి భవిష్యత్తుని ఎలా అంధకారమయం చేసుకుంటున్నారో ఆలోచించడం లేదు. జీవితానికో గమ్యం, లక్ష్యం లేకుండా జీవితాన్నో ఆటలా గడిపేస్తున్నారు. ఇలాంటి ఉదంతాలన్నీ చూసే కాబోలు మాధురిని వంచించిన వాడు ఛస్తానని భయపెట్టి దాన్ని లొంగదీసుకున్నాడు.

మాధురికి మేం అండగా ఉన్నాం గనుక ఈ మాత్రమైనా నిలదొక్కుకుంది. ఏ ఆలంబనా లేని పిల్లలు పిరికితనంతో ఆత్మహత్య చేసుకోవడమో ఇల్లు వదిలి పారిపోయి ఏ రెడ్‌లైట్ ఏరియాకో చేరడంతో కథ ముగుస్తుంది.

ఇలా రాస్తూపోతే దీనికో అంతం ఉండేట్టు కనబడడం లేదు.

విశ్వం! చిన్నప్పుడు దాని చిట్టిపొట్టి మాటలు విని మురిసిపోతూ దీన్ని నాకిచ్చెయ్యవే పెంచుకుంటాను అనక పెళ్లి కూడా చేసి పంపిస్తాను అనేవాడివి, గుర్తుందా? పెంచుకొని పెళ్లి చేయనక్కరలేదు గానీ దాని జీవితానికో గమ్యం ఏర్పరచాలిరా!

జరిగిందాని వలన ఈ సంవత్సరం అది పరీక్షలు రాయలేదు. ఇక్కడుంటే అదే ఆలోచిస్తూ రోజురోజుకూ కృంగిపోతోంది. అందుకే దాన్ని నీ దగ్గరకు పంపాలనుకుంటున్నాను. ఏమంటావు? వెంటనే ఏ సంగతీ తెలియజేయి. మరదలికీ పిల్లలకీ మా ఆశీస్సులు.

ప్రేమతో

అక్క

ఉత్తరం అందుకున్న విశ్వం మాధురిని వెంటబెట్టుకెళ్లేందుకు వచ్చాడు.

గలగలపారే సెలయేరులా తిరిగే మేనకోడలు మాటలు మరిచిపోయిన దానిలా అయిపోవడం చూసి విశ్వం కళ్లల్లో నీళ్లు తిరిగాయి.

ట్రెన్ ఎక్కించడానికి వచ్చిన వేణుగోపాలరావుకు దిగులుగా దీనంగా ఉన్న కూతుర్ని చూస్తే గుండె తరుక్కుపోయింది.

మాధురి పక్కన కూర్చొని "తల్లీ! ఏంట్రా ఇదీ? ఇక్కడివన్నీ ఇక్కడే వదిలెయ్యి! ఈ సంవత్సర కాలం నీ బ్రతుకు పుస్తకంలోంచి తీసెయ్యి. జరిగిందంతా ఓ పీడకలని మరిచిపో!" అంటూ కూతురి తల నిమిరాడు.

"బావగారూ! మాధురి గూర్చి మీరింకేమీ దిగులు పెట్టుకోవద్దు. ఇక నుండీ దాని బాధ్యత అంతా నాది!" అన్నాడు విశ్వం హామీ ఇస్తున్నట్లు.

"ఆ ధైర్యంతోనే నీతో పంపుతున్నాంరా!" అంది నిర్మల కన్నీళ్లతో.

భారమైన మనసులతో వీడ్కోలు తీసుకున్నారంతా.

కాలం మాన్పని గాయం ఉండదు. ఏదో నాటికి మాధురి గడిచిన చేదు జ్ఞాపకాలను మరిచి కొత్త జీవితం ఆరంభించకపోదు!

కానీ నాగరికత వెర్రితలలు వేసిన... ఈ విష సంస్కృతి కోరల్లో చిక్కుకునే ఈ యువతరాన్ని ఎవరు కాపాడుతారు?

★



## యుక్తా రాజమార్గం

సంతృప్తికి మించిన సంపద లేదు. సినిమాల్లో పెద్ద క్యారెక్టర్ల కోసం ఎదురుతెన్నులు చూసేకంటే వచ్చిన చిన్న అవకాశాల్ని సద్వినియోగం చేసుకోవడం ఉత్తమమని ఇప్పుడు చాలామంది తారలు భావిస్తున్నారు. యుక్తాముఖి కూడా ఇలాగే ఆలోచిస్తోంది. ''పెద్ద క్యారెక్టర్ల కోసం నేనెప్పుడూ చూడడంలేదు. చిన్న పాత్రల ద్వారా కూడా మన టాలెంట్‌ని నిరూపించుకోవచ్చు. చాలామంది టాప్ హీరోయిన్లు ఇప్పుడు ఈస్థితికి రావడానికి ముందు ఇలాంటి చిన్న క్యారెక్టర్లు చేసినవారే. వారిని స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగుతాను. పెద్ద పాత్రలు చేయడం టెన్షన్‌తో కూడుకున్నది. అనుకున్నట్టుగా వస్తుందో రాదోనని తెగ ఆలోచించాలి. చిన్న పాత్రలకి అవేం అక్కర్లేదు. అవంటే నాకందుకే ఇష్టం' అని చెబుతోంది యుక్తాముఖి. అవకాశాలు లేవని బాధపడకుండా ఇలా సంతృప్తి చెందడం మంచిదే కదా.

